ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 06.06.2026 సమయం:12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ మన దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు.

2. దేశ వ్యాప్తంగా 9 లక్షల 42 వేల మందికి పైగా రైతులు ఖేత్ బచావో అభియాన్ లో చేరారని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ తెలిపింది.

3. కేరళ, మాహే ప్రాంతాలలో ఈరోజు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది.

4. జపాన్‌లో ఈ రోజు జరిగే పురుషుల అండర్ -18 ఆసియా కప్ హాకీ ఫైనల్ మ్యాచ్‌లో భారత్.. జపాన్ జట్టుతో తలపడుతుంది.

--------------------------------

**PM-SURAT VISIT**

ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ మన దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలోమన దేశం 7.7 శాతం వృద్ధిని నమోదు చేసిందని తెలిపారు. నిన్న సాయంత్రం దామన్‌లో 2 వేల 970 కోట్ల రూపాయలకు పైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించిన అనంతరం ప్రధానమంత్రి ప్రసంగిస్తూ.... ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో భారత్ ఒకటిగా కొనసాగుతోందని పేర్కొన్నారు. భారీ మౌలిక సదుపాయాల

అభివృద్ధి , పేదల సంక్షేమ పథకాలకు ప్రాధాన్యత ఇస్తూ, సంస్కరణలతో ముందుకు దూసుకుపోతుందని దేశ ప్రజలకు హామీ ఇచ్చారు.

**Byte PM Modi**

అంతకుముందు, సూరత్‌లో 18 వేల కోట్ల రూపాయలకు పైగా విలువైన వివిధ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రధానమంత్రి మోదీ ప్రారంభించారు. అనంతరం ప్రధానమంత్రి మాట్లాడుతూ, భారతదేశపు మొత్తం 250 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యంలో ఒక్క గుజరాత్ నుంచే 50 గిగావాట్ల సహకారం అందుతోందని గుర్తుచేశారు.

**NSD**

------------------------

**SHAH - CHHATRAPATI SHIVAJI**

ఈరోజు ఛత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేక దినోత్సవం సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా శుభాకాంక్షలు తెలియజేశారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆత్మగౌరవం, సుపరిపాలన, దేశ రక్షణ అనే ఆదర్శాలతో కూడిన పాలనా వ్యవస్థను నిర్మించారని, ఇది భారతీయ ప్రజానీకంలో ఆత్మవిశ్వాసాన్ని నింపిందని కొనియాడారు. స్వరాజ్యం, స్వసంస్కృతి, స్వధర్మాల పట్ల ఆయనకున్న అచంచల అంకితభావం, ధైర్యసాహసాలే బాల శివాజీని ఛత్రపతిగా మార్చాయని సోషల్ మీడియా వేదికగా హోంమంత్రి పేర్కొన్నారు..శివాజీ మహారాజ్ చిన్న వయస్సులోనే హిందవీ స్వరాజ్యాన్ని స్థాపించాలని ప్రతిజ్ఞ చేసి, మొఘులులకు సవాలు విసిరారని గుర్తుచేశారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవితం నేటికీ కోట్లాది మంది యువకులలో దేశభక్తిని, సాంస్కృతిక గర్వాన్ని నింపుతూ నిరంతరం స్ఫూర్తినిస్తూనే ఉందని అమిత్ షా చెప్పారు.

**NSD**

------------------------

**AGRICULTURE MINISTRY – CAMPAIGN**

దేశ వ్యాప్తంగా 9 లక్షల 42 వేల మందికి పైగా రైతులు ఖేత్ బచావో అభియాన్ లో చేరారని, సమతుల్య ఎరువుల వినియోగాన్ని ఈ ప్రచారం ఒక దేశవ్యాప్త ప్రజా ఉద్యమంగా మార్చిందని కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది. భూమి సారవంతం చేయడం, సమతుల్య ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించడం , స్థిరమైన వ్యవసాయ పద్ధతులను

పెంపొందించడమే లక్ష్యంగా కేంద్ర మంత్రిత్వ శాఖ ఈ ప్రచారాన్ని ప్రారంభించింది. ఈ అభియాన్ కింద ఇప్పటివరకు 17 వేల 800 కి పైగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించి, దాదాపు 6 లక్షల 98 వేల మంది రైతులకు చేరవయ్యామని, దీనితో పాటు, సుమారు 3 వేల 700 శిక్షణా కార్యక్రమాలను నిర్వహించి, 1 లక్షా 57 వేల మందికి పైగా పాల్గొన్నవారికి సమతుల్య ఎరువుల వినియోగం, నేల ఆరోగ్య నిర్వహణ , శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులపై సమాచారాన్ని అందించామని వ్యవసాయ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. రైతులకు సేంద్రీయ, ప్రత్యామ్నాయ పోషకాల వాడకం , సమగ్ర పోషక నిర్వహణ పద్ధతులపై అవగాహన కల్పించడానికి 8 వేల 850 కి పైగా క్షేత్ర ప్రదర్శనలను ఏర్పాటు చేశామని , ఈ ప్రదర్శనలు రసాయన ఎరువులపై ఆధారపడటాన్ని తగ్గించెందుకు దోహదపడతాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**NSD**

**------------------------**

**CBSE**

కేంద్ర మాధ్యమిక విద్యా బోర్డు మార్కుల వెరిఫికేషన్, రీ-ఎవాల్యుయేషన్ దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీని జూన్ 7వ తేదీ వరకు పొడిగించింది. విద్యార్థులు రేపు అర్ధరాత్రి వరకు తమ దరఖాస్తులను సమర్పించవచ్చని బోర్డు ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో తెలిపింది. విద్యార్థులకు దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయడానికి అదనపు సమయం కల్పించేందుకు, వారి ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు CBSE పేర్కొంది.

**NSD**

**------------------------**

**UNSC**

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో తన తాత్కాలిక సభ్యత్వాన్ని పాకిస్తాన్ దుర్వినియోగం చేస్తూ... జమ్మూ కాశ్మీర్ గురించి తప్పుడు కథనాలను ప్రచారం చేస్తోందని భారత్ ఆరోపించింది. ఐక్యరాజ్యసమితి సర్వ సభ్య సమావేశంలో మండలి వార్షిక నివేదికపై చర్చ సందర్భంగా మాట్లాడిన భారత్ ప్రతినిధి పి.హరీష్...భద్రతా మండలిలో పాకిస్థాన్ తన బాధ్యతలను గుర్తించాలన్నారు.

**S/B - HARISH**

**NSD**

------------------------

## JAISHANKAR BIMSTEC

బిమ్‌స్టెక్ దినోత్సవం సందర్భంగా విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ శుభాకాంక్షలు తెలిపారు. బంగాళాఖాత ప్రాంతంలో సంయుక్త శ్రేయస్సు, కనెక్టివిటీ, స్థితిస్థాపకతను బిమ్‌స్టెక్ పెంపొందిస్తోందని సోషల్ మీడియాలో పేర్కొన్నారు. పరస్పర సహకార స్ఫూర్తితో సభ్య దేశాలతో భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి భారత్ కట్టుబడి ఉందన్నారు. బంగాళాఖాత తీర ప్రాంత దేశాల మధ్య ఆర్థిక సహకారాన్ని పెంపొందించడమే లక్ష్యంగా బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్ ఫర్ మల్టీ-సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్ - బిమ్‌స్టెక్ అనే ఈ ప్రాంతీయ సంస్థ ఏర్పాటైంది.

**NSD**

------------------------

## RBI FPI FRAMEWORK

విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడిదారులు ప్రభుత్వ సెక్యూరిటీలలో పెట్టే పెట్టుబడుల నిబంధనలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సవరించింది.. సవరించిన నిబంధనల ప్రకారం, జనరల్ రూట్ ద్వారా పెట్టుబడి పెట్టే FPIలకు కొన్ని పరిమితులను తొలగించడం వల్ల మరింత సులభమవుతుంది.. అలాగే, ప్రభుత్వ , రాష్ట్ర ప్రభుత్వ సెక్యూరిటీల కోసం ప్రస్తుతం ఉన్న జనరల్, లాంగ్-టర్మ్ పెట్టుబడి విభాగాలను ఆర్‌బీఐ విలీనం చేసింది. సవరించిన మార్గదర్శకాలు తక్షణమే అమల్లోకి వచ్చాయి.

**NSD**

------------------------

## INDIA-US ARMY TALKS

భారత్, అమెరికా ఆర్మీ టు ఆర్మీ స్టాఫ్ టాక్స్ 29వ సదస్సు హవాయిలో జరిగింది. దీనికి భారత సైన్యానికి చెందిన డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్, యుఎస్ ఆర్మీ పసిఫిక్ డిప్యూటీ కమాండింగ్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ జోయెల్ వోవెల్ సంయుక్తంగా అధ్యక్షత వహించారు.

ఉమ్మడి భద్రతా ప్రయోజనాలకు మద్దతుగా ద్వైపాక్షిక రక్షణ సహకారాన్ని బలోపేతం చేయడం, పరస్పర కార్యాచరణను మెరుగుపరచడం, వృత్తిపరమైన మార్పిడిని విస్తరించడం, సైనిక సహకారాన్ని మరింత బలోపేతం చేయడం వంటి అంశాలపై ఈ చర్చలు సాగాయి. ఇరు దేశాల సైన్యాల మధ్య పెరుగుతున్న భాగస్వామ్య పరిధిని ఇరుపక్షాలు అభినందించాయి.

**NSD**

**------------------------**

**TELANGANA- EXHIBITION**

తెలంగాణ రైజింగ్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం నిన్న హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో **త్రెడ్ పోచంపల్లి** చేనేత ప్రదర్శనను ప్రారంభించింది. ఈ ప్రదర్శనను వ్యవసాయ, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. పోచంపల్లి ఇక్కత్ చేనేత కళకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందని అన్నారు. 2003లో లభించిన భౌగోళిక గుర్తింపు ఇక్కడి నేత కార్మికుల నైపుణ్యానికి నిదర్శనమన్నారు. గత రెండున్నరేళ్లలో చేనేత రంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ. 1,400 కోట్లకు పైగా ఖర్చు చేసిందని తెలిపారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ నేత కార్మికులకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. నేతన్నలకు ఆధునిక డిజైన్లు, సరికొత్త సాంకేతిక శిక్షణ అందించేందుకు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.మరో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ఒక అగ్గిపెట్టెలో ఇమిడిపోయేంత చీరలను నేసి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచిన పోచంపల్లి నేత కార్మికులను ప్రశంసించారు. ఈ ప్రతిభే ఈ పట్టణానికి **సిల్క్ సిటీ ఆఫ్ ఇండియా** అనే పేరును తెచ్చిపెట్టిందన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో దాదాపు 12,000 మంది చేనేత కార్మికులు ఈ వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్నారని పేర్కొన్నారు. ఈ నేత కార్మికులకు మెరుగైన మార్కెట్ అవకాశాలను కల్పించడమే ఈ ప్రదర్శన ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. ఒక చేనేత ఉత్పత్తిని కొనడం అంటే.. ఒక కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలబడటమే అని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు.

**NSD**

------------------------

**AP JAN SENA RS**

ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభ ఎన్నికలకు జనసేన పార్టీ అభ్యర్థిగా లింగమనేని రమేశ్‌ను ఆ పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ప్రకటించారు. ఈ మేరకు పార్టీ ఒక అధికారిక ప్రకటనను విడుదల చేసింది. లింగమనేని రమేశ్ ఈరోజు తన నామినేషన్ పత్రాలను దాఖలు చేయనున్నారు. రమేశ్ 2015 నుండి జనసేన పార్టీలో కొనసాగుతున్నారు.

**NSD**

------------------------

**IMD WEATHER**

ఈరోజు కేరళ, మాహే ప్రాంతాలలో అక్కడక్కడా అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున భారత వాతావరణ శాఖ **రెడ్ కలర్** హెచ్చరికను జారీ చేసింది. అలాగే ఈరోజు ఈశాన్య భారతదేశం, కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, , కారైకాల్‌లోని పలు ప్రాంతాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. పశ్చిమ బెంగాల్, తెలంగాణ, కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్ర, రాయలసీమ, అండమాన్ నికోబార్ దీవులు, ,లక్షద్వీప్‌లలో కూడా ఇటువంటి వాతావరణ పరిస్థితులే ఉండవచ్చని అంచనా వేసింది.

**NSD**

------------------------

**HOCKEY- U-18 ASIA CUP FINAL**

జపాన్‌లో ఈ రోజు జరిగే పురుషుల అండర్ -18 ఆసియా కప్ హాకీ ఫైనల్ మ్యాచ్‌లో భారత్.. జపాన్ జట్టుతో తలపడుతుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3:30 గంటలకు కాకమిగహారా వేదికగా ప్రారంభమవుతుంది. కాగా నిన్న జరిగిన రెండవ సెమీఫైనల్‌లో, భారత్ 5-3 తేడాతో తన చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌ను ఓడించి ఫైనల్‌కు దూసుకెళ్లింది.

**NSD**

------------------------

**SJ MP-I 06.06.2025**

**JAISHANKAR BIMSTEC**

External Affairs Minister Dr S Jaishankar today extended greetings on the occasion of BIMSTEC Day. In a social media post, Dr jaishankar said that BIMSTEC is advancing shared prosperity, connectivity, and resilience across the Bay of Bengal region. He added that India reaffirms its commitment to deepening collaboration with fellow BIMSTEC member states, in the spirit of solidarity and mutual cooperation.

The Bay of Bengal Initiative for Multi-Sectoral Technical and Economic Cooperation (BIMSTEC) is a regional organization which is aimed at promoting economic cooperation between countries bordering the Bay of Bengal.

**<><>SAMARTH/0704 HRS**

**PM SURAT**

Prime Minister Narendra Modi has asserted that the foundation of the Indian economy remains exceptionally strong, with the nation recording a robust 7.7 percent growth in the fiscal year 2025-26 despite a global economic crisis. Addressing a large gathering after launching a series of developmental projects, worth around 2,970 Crore rupees in Daman last evening, the Prime Minister noted that India continues to be among the fastest-growing economies in the world.

**[S/B - PM DAMAN GDP - 27 SECS]**

Earlier, Mr Modi launched various infrastructure projects worth over 18 thousand crore rupees in Surat. Addressing the gathering the Prime Minister pointed out that out of India's total renewable energy capacity of 250 Gigawatts, Gujarat alone contributes 50 Gigawatts, accounting for a crucial fifth of the nation's green energy share.

**SJ:: AARTI MP-I**

**06.06.2025**

**TELANGANA- EXHIBITION**

The Telangana government launched the "Thread Pochampally" Handloom Exhibition yesterday at HITEX, Hyderabad, as part of the "Telangana Rising" programme. The exhibition was inaugurated by Agriculture and Handloom Minister Tummala Nageswara Rao and Roads and

Buildings Minister Komatireddy Venkat Reddy.

Minister Tummala Nageswara Rao said that Pochampally Ikat handloom art is recognised worldwide. He noted that the GI tag received in 2003 is proof of the skill of the weavers here. He also said that the government has spent more than Rs. 1,400 crore in the last two and a half years for the development of the handloom sector. He assured that the government will always support the weavers. He added that the Indian Institute of Handloom Technology (IIHT) has been set up to provide modern designs and new technology training to weavers.

Minister Komatireddy Venkat Reddy praised the weavers of Pochampally, who amazed the world by weaving sarees so thin that they can fit inside a matchbox, earning the town the title of "Silk City of India." He said that around 12,000 handloom workers in Yadadri Bhuvanagiri district depend on this profession for their livelihood. He stated that the main goal of this exhibition is to provide better market opportunities for these weavers. He also said, "Buying a handloom product means standing by a family.More than 100 handloom stalls have been set up at the exhibition. The event will continue until June 8.

**SAPTHAGIRI, HYDERABAD, MAIL, 0520**

**SJ** **MP-I**
**06.06.2025**
**IMD WEATHER**

India Meteorological Department (IMD) has issued a red colour warning for Very Heavy Rainfall with isolated Extremely Heavy Rainfall over Kerala and Mahe today. Heavy to Very Heavy Rainfall conditions are also expected over parts of North East India, Karnataka, Tamil Nadu, Puducherry and Karaikal for the day. Similar conditions have been predicted over Sub Himalayan West Bengal, Telangana, Konkan, Goa, Madhya Maharashtra, Rayalaseema, Andaman and Nicobar Islands and Lakshadweep.

The Weather Agency predicted thunderstorm accompanied by lightning and gusty winds over Delhi, Haryana, Chandigarh, Punjab, Uttarakhand, East Uttar Pradesh, Madhya Pradesh, Jharkhand and Jammu and Kashmir today. Meanwhile thundersquall conditions are expected over Bihar, Chhattisgarh, Odisha, and Rajasthan today.

Furthermore, IMD forecast Heat Wave conditions over Coastal Andhra

Pradesh for the day. The Met Department also predicted Hot and Humid weather conditions over Odisha today.

**<><>SAMARTH/0651 HRS**

**SJ MP-I**
**06.06.2025**
**SHAH - CHHATRAPATI SHIVAJI**

Union Home Minister Amit Shah today extended greetings on the occasion of the coronation day of Chhatrapati Shivaji Maharaj. In a social media post, Mr Shah said that Chhatrapati Shivaji Maharaj built a system of governance rooted in the ideals of self-respect, good administration, and national defense, which instilled a new sense of confidence in the Indian populace. The Home Minister added that the unwavering dedication to Swaraj, Swasanskriti, and Swadharma, along with the indomitable courage, transformed the young Shivaji into a Chhatrapati. He said that even at a tender age, Chhatrapati Shivaji Maharaj took the vow to establish Hindavi Swarajya and challenged the Mughals. Mr Shah emphasized that the life of Chhatrapati Shivaji Maharaj continues to inspire millions of young people with the spirit of patriotism and cultural pride even today.

**<><>SAMARTH/0723 HRS**

**SJ:: AARTI MP-I**
**06.06.2025**
**RBI FPI FRAMEWORK**

The Reserve Bank of India has simplified the rules governing investments by Foreign Portfolio Investors, or FPIs, in Government Securities. The revised framework is aimed at making investments easier and reducing compliance requirements for foreign investors. More from our Mumbai correspondent:

**VC: ANKITA**

***Under the revised framework, FPIs investing through the General Route will get greater flexibility, as certain investment restrictions have been removed. The RBI has also merged the existing 'general' and 'long-term' investment categories into a single limit***

***for Government Securities and State Government Securities. For FY 2026-27, the investment limit for Central Government Securities has been fixed at ₹4,62,490 crore for the first half of the year and ₹4,77,006 crore for the second half. For State Government Securities, the corresponding limits have been set at ₹1,53,043 crore and ₹1,64,242 crore respectively. The revised directions have come into effect immediately. Ankita Apte, Akashvani News, Mumbai.***

**<><>Ankita Apte, , Mumbai, MAIL, 0731**

**SJ: MP-II 06.06.2026**

**HOCKEY- U-18 ASIA CUP FINAL**

In Hockey, India will face host Japan in the final of the Men's U18 Asia Cup 2026 in Kakamigahara, Japan, today. The match will start at 330 PM IST. Earlier yesterday, India beat its arch-rival Pakistan 5-3 in the second semifinal in a high-scoring contest. Japan had booked its place in the final with a commanding 8-1 win over Malaysia in the first semifinal. Pakistan will take on Malaysia in the third-place match.

**BIMAL/NET/0721 HRS**

**TAPAN DP-II**
**06.06.2025**
**INDIA-US ARMY TALKS**

The 29th Edition of the India-US Army to Army Staff Talks (AAST) was held in Hawaii, co-chaired by Lieutenant General Rajiv Ghai, Deputy Chief of the Army Staff (Strategy) and Lieutenant General Joel Vowell and the Deputy Commanding General of the US Army Pacific. The discussions focused on strengthening bilateral defence cooperation, enhancing interoperability, expanding professional exchanges and deepening military collaboration in support of shared security interests. Both sides appreciated the growing scope of Army-to-Army engagements and reaffirmed their commitment to further strengthening the India-US strategic partnership.

**CHIRAG/ADG PI - INDIAN ARMY/1122 HRS**

**TAPAN::NAVNEET DP-I**

**06.06.2025**
**AP JAN SENA RS**

In Andhara Pradesh, Jana Sena Party president Pawan Kalyan has announced Lingamaneni Ramesh as the party's candidate for the upcoming Rajya Sabha election. The announcement was made through an official statement issued by the party.Lingamaneni Ramesh is scheduled to file his nomination papers today.

According to the party, Ramesh has been associated with Jana Sena and its leadership since 2015.

**ALLU MURALI/VIJAYAWADA/MAIL/1007 HRS**